

1న కాకినాడలో జాబ్ మేళా

కాకినాడ : వికాస కార్యాలయంలో మే 1న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని వికాస పీడీ కె.ఎల్.రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఎస్‌డివిఎల్ కంపెనీలో హెచ్‌ఆర్, సైట్ ఇంజినీర్, బ్లూ ఓషన్ బయోటెక్ ల్యాబ్ కెమిస్ట్, షిఫ్ట్ ఇన్చార్జ్, మిషన్ ఆపరేటర్, యు బ్రాండ్ ఇండియా లిమిటెడ్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్, కో-జెంట్ ఈ సర్వీస్‌లో బిపిఒ, నిట్ (ఐసిఐసిఐ) బ్యాంక్ రిలేషన్ షిప్ మేనేజర్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ, హుండాయ్ మోబిస్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. డిడియుజికెవై స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తామన్నారు. ఎస్ఎస్‌సి నుంచి పీజీ వరకు ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. నెలకు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం, ఉంటుంది అన్నారు. వివరాలకు 8297400666 ఫోన్ నెంబర్, లేదా వికాస వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

కదం తొక్కిన అంగన్‌వాడీలు

ఐసిడిఎస్ పీడీ కార్యాలయం వద్ద ధర్నా
మండుటెండలో 3 గంటల పాటు ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు కదం తొక్కారు. కాకినాడలో ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద మండుటెండను సైతం లెక్కచేయకుండా శుక్రవారం దాదాపు మూడు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. సమస్యల పరిష్కారం పట్ల అధికారులు చూపెడుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రెండు నెలల పెండింగ్ వేతనాన్ని తక్షణమే చెల్లించాలని, ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అంతర్గత వ్యవహారాల్లో అధికారుల జోక్యాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడాల పద్మ, ఇ.చంద్రావతి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కషి చేయాలని, సమస్యలను విన్నవించడానికి వెళ్లిన యూనియన్ నాయకురాలు చంద్రావతి పట్ల పీడీ వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమన్నారు. యూనియన్‌లో ఎవరు నాయకులుగా ఉండాలో కార్యకర్తలు తేల్చుకుంటారని, ఇందులో అధికారుల ప్రమేయాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ట్రేడ్ యూనియన్ చట్ట ప్రకారం ఎన్నుకున్న నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చర్చలు నిరాకరిస్తే అది చట్ట వ్యతిరేకం అవుతుందని తెలియజేశారు. నెల తరబడి వేతనాలను పెండింగ్‌లో పెడితే చిరుద్యోగులైన అంగన్‌వాడీలు ఎలా బతకాలి? అని ప్రశ్నించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు సంబంధం లేని ప్రైవేటు వ్యక్తులు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ప్రమోషన్ల విషయంలో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారన్నారు. అందుకు జిల్లా అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. తక్షణమే ప్రైవేటు వ్యక్తుల ప్రమేయాన్ని నివారించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. కర్ణాటక, కేరళ, గుజరాత్ రాష్ట్రాల్లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఆయా రాష్ట్రాలు అమలుకు సిద్ధపడుతుంటే ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్పందించక పోవడం మిలిటెంట్ పోరాటాలకు దారితీస్తుందని హెచ్చరించారు. తక్షణమే అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మే 1న అన్ని మండలాల్లో జరిగే కార్మిక ప్రదర్శనలో అంగన్‌వాడీలు భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీల ధర్నా సందర్భంగా పిడి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. సమస్యలను పరిష్కరించడానికి కషి చేయాల్సిన అధికారులు పోలీసులను అడ్డుపెట్టుకుని అణచివేయాలనే చర్యలకు పాల్పడటం సరికాదంటూ ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం పిడి వచ్చి సమాధానం చెప్పే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేయడంతో చివరకు పీడీ కే.ప్రమీల బయటకు వచ్చి సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చి వినతిపత్రం స్వీకరించారు. దాంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మలకా రమణ, మెడిశెట్టి వెంకట రమణ, నర్ల ఈశ్వరి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రాజేశ్వరి, బుల్లెమ్మ, మేరీ సమాధానం, ధనలక్ష్మి, నాగమణి, అమలావతి, నీరజ, జ్యోతి , కోశాధికారి రమణమ్మ, బాలం లక్ష్మీ, చామంతి తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనలో పాల్గొన్న అంగన్‌వాడీలు



ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న బేబిరాణి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు శేషబాబ్జి

పూర్తిస్థాయి ఫలితాలకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ఫలితాలు వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీ వంగా గీత కోరారు. శుక్రవారం కలెక్టరేట్ వివేకానందహాల్లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం ఎంపీ అధ్యక్షతన జరిగింది. జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, కలెక్టర్ కృతికాశుక్లా పాల్గొన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి మాతృవందన యోజన, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ఐసిడిఎస్ కొత్త ప్రాజెక్టులు, మిషన్ వాత్సల్య, దిశ వన్‌స్టాప్ సెంటర్, భూసార విశ్లేషణ ఫలితాల కార్డు, పరంపరాగత్ కషి వికాస్ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితరాల పురోగతిని సమీక్షించారు. ఎంపీ మాట్లాడుతూ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమంపై మండలాల వారీగా అవగాహన కల్పించాలన్నారు. 2022-23లో 86 యూనిట్లు లక్ష్యం కాగా 135 యూనిట్లు ప్రారంభమైనట్లు తెలిపారు. 2022-23లో 22 క్లస్టర్లలో 32,560 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వ్యవసాయాధికారులు వివరించారు. రైతుల పంట యాజమాన్యానికి ఉపయోగపడే భూసార విశ్లేషణ ఫలితాల కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనిట్‌పై 40 శాతం రాయితీతో అమలయ్యే కిసాన్ డ్రోన్ల పైలట్ ప్రాజెక్టును జిల్లాలో విజయవంతంగా అమలుచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పామాయిల్ సాగు, మొక్కలు పంపిణీ, 35 శాతం రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుపై ఉద్యాన శాఖ అధికారులు వివరించారు. జిల్లాలోని 385 గ్రామ పంచాయతీల్లో గ్రామీణ పేదలకు ఉపాధి కల్పన, ఉపాధి వేతనాలు, గ్రామీణ సుస్థిర ఆస్తుల కల్పన తదితర అంశాలను డ్వామా పీడీ వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో ఉండగా మరణించిన వారికి బీమా క్లెయిమ్‌లు పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషణ భద్రత పథకాలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. మిషన్ వాత్సల్య సజావుగా అమలయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఒ ఎన్‌వివి.సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డిఎంహెచ్ఒ ఆర్.రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, ఉద్యాన అధికారి బివి.రమణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వంగా గీత

నాగులాపల్లిలో 'ప్రచార భేరి'

ప్రజాశక్తి- యు కొత్తపల్లి

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మోడీని గద్దె దింపండి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో శుక్రవారం నాగులాపల్లి గ్రామంలో ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరావు, కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, నాయకులు జి.శ్రీను, సిహెచ్.నారాయణరెడ్డి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

149 ఆలయాల నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి - కాజులూరు

దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో 149 ఆలయాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టామని కాకినాడ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పులి నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం మండలంలో పలుగ్రామాల్లో నిర్మించే ఆలయ నిర్మాణ స్థలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కాజులూరు మండలంలో 33 ఆలయాల నిర్మాణానికి స్థలాలు పరిశీలిస్తున్నామన్నారు. ఆయన వెంట జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకట సుబ్బారావు, వైస్ ఎంపిపి పెద్దిరెడ్డి వెంకటరమణ, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

250 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని పారుపాకలో టిడిపి నాయకులు కోసూరు కృష్ణవర్మ, మువ్వల సామరాజు, తిరుమల వెంకన్న దొర ఆధ్వర్యంలో శుక్రవారం తునికి చెందిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పెద్దాపురంలో భూహక్కు రీసర్వే

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎన్‌వివి.సత్యనారాయణ ఆధ్వర్యంలో చైర్మన్ బొడ్డు తులసిమంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి జగనన్న భూ హక్కు భూ రక్షణ పథకం రీ సర్వే ప్రాజెక్టును ప్రారంభించారు. ఆర్‌డి సత్యనారాయణ మాట్లాడారు. ఈ పథకంలో అధునాతన సాంకేతిక విధానంతో సర్వే చేస్తారన్నారు. కొత్త సర్వే, రెవెన్యూ రికార్డులను తయారుచేసి ప్రతి ఆస్తికి ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత హక్కు పత్రం ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, సచివాలయాల సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆక్వా చెరువుల తవ్వకాలపై ఆందోళన

ప్రజాశక్తి - తాళ్లరేవు

పచ్చని పంట పొలాల మధ్య ఆక్వా చెరువులు మాకొద్దు అంటూ పటవల గ్రామంలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు ఆక్వా చెరువులు తవ్వుతున్న పెమ్మాడి కామేశ్వరరావు చెరువులు వద్ద ఆందోళన చేశారు. ఆక్వా చెరువులు తవ్వవద్దని యంత్రాలను ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు అడ్డుకున్నారు. పటవల గ్రామంలో పెమ్మాడి కామేశ్వరరావు అనే రైతుకు 14 ఎకరాలు సొంత భూమి ఉంది. ఇప్పటికే నాలుగు ఎకరాలు రొయ్యల చెరువులుగా మార్చారు. మిగతా పది ఎకరాలు రొయ్యల చెరువులుగా తవ్వడానికి జెసిపి తీసుకువచ్చారు. ఇక్కడ రొయ్యల చెరువుల తవ్వవద్దని మా పంట పొలాలన్నీ నష్టపోతామని చుట్టుపక్కల ఉన్న రైతులు అంగీకారం లేకుండా చెరువులు తవ్వితే ఒప్పుకోమని అడ్డగించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ పచ్చని పంట పొలాల మధ్య రొయ్యల చెరువుల తవ్వకంతో వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. చుట్టుప్రక్కల ఉన్న రైతులు అంగీకారంతో ఆక్వా చెరువులు తవ్వాలని లేనిచో నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సుమారు రెండు గంటల పాటు చెరువులు తవ్వే పెమ్మాడి కామేశ్వరరావు చుట్టుపక్కల ఉన్న చిన్న సన్నకారు కౌలు రైతులు మధ్య చర్చలు జరిపిన సఫలం కాలేదు. రైతులు జెసిబిని నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి గోవిందరావు, వాసంశెట్టి శ్రీను, పసలపూడి గోపాలకష్ణ, అన్నపు సత్తిరాజు, వనుము అప్పన్న, గెద్దాడ సత్తిబాబు, పడాల శ్రీను, ఎన్నపు రవికుమార్, వనుముగోపాలకష్ణ పాల్గొన్నారు.



ఆక్వా తవ్వకాలను అడ్డుకుంటున్న రైతులు

కార్మిక ర్యాలీ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మే 1న జరిగే కార్మిక ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్షులు శేషబాబ్జి పిలుపునిచ్చారు. సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంఔ పి.అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు శేషబాబ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కార్మికులకు అనేకరకాలుగా నష్టం చేస్తున్నాయన్నారు. కార్మిక చట్టాలు మార్చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్మేస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా జరిగే ప్రదర్శనలో అందరూ పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అనంతలక్ష్మి, నాగలక్ష్మి, ఒఎన్‌జిసి వర్కర్స్ యూనియన్ నాయకులు జల్లి రవికుమార్, పంచాయతీ వర్కర్స్ యూనియన్, పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్, ఆశాలు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శేషబాబ్జి

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

శ్రీ రంగనాయకపురం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.లక్ష్మి, వై.రూపవాణి, సిఆర్‌పి టి.మీరాసాహెబ్, పిఎంసి చైర్మన్ మేడిద జ్యోతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

ప్రజాశక్తి -కరప

పుస్తక పఠనంతోనే జ్ఞాన సముపార్జన సాధ్యమని, ప్రపంచంలో మేధావులు అందరూ పుస్తకాలు చదివే విజ్ఞానవంతులు అయ్యారని ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు అన్నారు. శుక్రవారం కరప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 టెన్త్ బ్యాచ్‌కి విద్యార్థులు రూ. 1.05 లక్షలతో ఏర్పాటు చేసిన లైబ్రరీని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకె శ్రీలక్ష్మి, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, వైసిపి మండల అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు మద్దూరి గంగాభవాని, పిఎంసి చైర్మన్ శ్రీపాదం రమాదేవి, ఎంపిడిఒ స్వప్న, ఎంఇఒ కృష్ణవేణి, హెచ్‌ఎం లీలమనోహర్ పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -కరప

కరపలో మజ్జిగ చలవేంద్రాన్ని ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు ప్రారంభించారు. శుక్రవారం కరప, పెనుగుదురు రహదారి మధ్య సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం వద్ద చిక్కాల దొరబాబు, చిక్కాల సుబ్బారావు దీన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిక్కాల మాట్లాడుతూ వేసవి తాపం తీవ్రంగా ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిక్కాల సుబ్బారావు, మాజీ సర్పంచ్ పోలిశెట్టి నారయ్య, టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్నచౌదరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య కోసం పోరాడాలి : ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - కాకినాడ

శాస్త్రీయ విద్య కోసం పోరాడాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు యుటిఎఫ్ హోమ్‌లో జిల్లా సహాయ కార్యదర్శి జి.దినేష్‌కుమార్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఎంఎల్‌సి ఐవి పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు. కేంద్ర ప్రభుత్వం శాస్త్రమైన విద్యకు పాతరేస్తుందని అశాస్త్రమైన విద్యా విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే సిబిఎస్‌ఇ సిలబస్‌లో జీవ పరిణామ సిద్ధాంతాన్ని తీసివేశారన్నారు. శాస్త్రీయమైన విద్యతోనే సమాజం అభివద్ధి చెందుతుందన్నారు. అశాస్త్రీమైన విద్యా విధానాన్ని వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నూతన జాతీయ విద్యా విధానంతో పేదలు విద్యకు దూరమవుతారన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ అధికారంలోకి వచ్చాక ఆ మాట మరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.రాజా, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి లలిత, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో శ్రీనిధి విజయకేతనం

ప్రజాశక్తి - అన్నవరం

శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో గల శ్రీనిధి కళాశాల విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో తూము చంద్రకాంతి 981 మార్కులు సాధించి నియోజకవర్గంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. రొంద నాగలక్ష్మి 967 ద్వితీయ స్థానంలో నిలిచింది. బైపిసిలో ఉమ్మిడి ఉషా 939, కొశిరెడ్డి అఖిల 927 మార్కులతో వరుసగా మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. సిఇసిలో మల్లిపాము వరలక్ష్మి 923, కె.ఉదయచంద్రిక 923 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ సిఇసిలో శెట్టి రాజేష్ 450, ఎంపిసిలో గుండు సుధ 449, బైపిసిలో నరాల దీపికశ్రీవల్లీ 400 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దాసం గంగామహేష్, ప్రిన్సిపల్ నాయుడు రవి, అధ్యాపకులు అభినందించారు.

నాడు-నేడు పనుల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెం, కొండపల్లి గంగన్న మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని కాకినాడ డివిజనల్ డెవలప్‌మెంటు ఆఫీసరు పాఠంశెట్టి నారాయణమూర్తి ఆదేశించారు. మండలంలోని వేట్లపాలెం జడ్‌పి పాఠశాలలో నాడు-నేడు పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. పనులు నాణ్యంగా, వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య, మండల ఇంజనీర్ కె.మణిమాల, హెచ్‌ఎం అనురాధ ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్


మండలంలోని వేట్లపాలెం, పి.వేమవరం, పెద్దాపురంలకు చెందిన బాధితులకు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పంపిణీ చేశారు. దూలపల్లి సభాకరరావు, పద్మనాభుని వరలక్ష్మి, వాసంశెట్టి మంగమ్మలకు వైద్య సహాయం నిమిత్తం సుమారు రూ.97 చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఉండూరు ఉప సర్పంచి కొప్పిరెడ్డి రాధాకృష్ణ, వైసిపి నాయకుడు గోలి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ప్రతిభ స్టూడెంట్స్ క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి- గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇసిఇ విభాగం ప్రతిభ స్టూడెంట్స్ క్లబ్‌ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎన్ఐటి ఎపి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.కష్ణ చైతన్య హాజరై ప్రారంభించారని ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య వైర్లెస్ సెన్సార్ నెట్‌వర్క్ అండ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఈ క్లబ్ వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. డీన్ డాక్టర్ పివి.రవికుమార్, విభాగాధిపతి జి.రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మత్స్యకారులకు బాసటగా జనసేన

ప్రజాశక్తి - కాకినాడ

సముద్రంలో వేటకు వెళ్లిన ప్రతి మత్స్యకారునికి జనసేన బాసటగా నిలుస్తుందని ఈ వేట విరామ సమయంలో వారికి ప్రభుత్వ పరిహారాన్ని సకాలంలో అందించాలని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. మత్స్యకారుల పొట్ట కొట్టే జిఒ 2170ని వెంటనే రద్దు చేయాలన్నారు. శుక్రవారం కాకినాడ ఏటిమొగ ప్రాంతంలో ఉన్న మత్స్యశాఖ కార్యాలయం ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మత్స్యకారుల బాసటగా జనసేన భారీ సభను నిర్వహించింది. ఈ సభకు నాదెండ్ల మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వేటపరిహారంలో నిబంధనల కొర్రీ తగదన్నారు. వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే మతదేహం దొరికితేనే పరిహారం ఇస్తామని సూచించే నిబంధన తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కాకినాడ కుంభాభిషేకం రేవులో సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని దీన్ని అడ్డుకుంటామన్నారు. అనంతరం మత్స్యశాఖ జేడి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముత్తా శశిధర్, పంతం నానాజీ, కందుల దుర్గేష్, తుమ్మల బాబు, మాకినీడి శేషకుమారి, వరుపుల తమ్మయ్య బాబు, వేగుళ్ల లీలా కష్ణ, సంగిశెట్టి అశోక్, కడలి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ఆర్ నిధులతో రహదారుల అభివృద్ధి

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఒఎన్‌జిసి సిఎస్‌ఆర్ నిధులతో గ్రామాల్లోని రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం చొల్లంగి గొల్లలపేటలో రూ.15లక్షల సిఎస్‌ఆర్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, పోలేకుర్రు పంచాయతీ తోటపేటలో రూ.28 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. తోటపేటలో జరిగిన సభలో ఎంఎల్‌ఎ మాట్లాడారు. 20 రోజుల్లో సిసి రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం మిగిలిన రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్‌సాగర్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, బూరెల వెంకటరాజు, వెంటపల్లి నూకరాజు, వైసిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భార్య, అత్తపై హత్యాయత్నం

ప్రజాశక్తి - ఐ పోలవరం

భార్య, అత్తపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం జి.వేమవరంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నిచ్చినకోళ్ల బలరామ్ గుత్తెనదీవి సెంటర్ జ్యోతిస్టూడియో పైన ఉన్న రూములో రెండు నెలల నుండి కుటుంబంతో అద్దెకు ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య, భర్తలు తరచూ గొడవ పడేవారు. శుక్రవారం కూడా వారు గొడవ పడ్డారు. ఆగ్రహం చెందిన బలరామ్ అక్కడ ఉన్న కత్తితో భార్య, అత్తపై దాడి చేశాడు. అనంతరం చీమల మందు తాగాడు. అక్కడ ఉన్న స్థానికులు పోలీస్‌లకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. వారిని 108 అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.

చోరీ కేసులో ఏడాది జైలుశిక్ష

ప్రజాశక్తి . కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలం వల్లూరులో 2019 ఆగస్టు 23న జరిగిన బంగారం దొంగతనం కేసులో ముద్దాయికి ఏడాది జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ఆలమూరు జెఎఫ్ సిఎం కోర్టు జడ్జి కె.దైవకప శుక్రవారం తీర్పు చెప్పారు. అంగర ఎస్ఐ బి.చంటి తెలిపిన వివరాల ప్రకారం వల్లూరు గ్రామంలోని వల్లూరి సీతారత్నంకు చెందిన నగదు, బంగారం, వెండి ఆభరణాలను నిందితులు పతివాడ లోవరాజు, మండెల సూర్య భాస్కరరావు, దొంగిలించారు. మండెల నాగ భాస్కరరావును విచారణలో ఇంతకు ముందే జైలు శిక్ష విధించగా , పతివాడ లోవరాజుకు శుక్రవారం శిక్షను ఖరారు చేశారు. వల్లూరులో గత 2022 డిసెంబర్ 19న జరిగిన మోటారు సైకిల్ దొంగతనం కేసులో నేరం రుజువు కావడంతో నిందితులైన వీరిద్దరికి ఏడాది జైలు శిక్ష, రూ. 1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కాగా ఎపిపి వి.శ్రీరామమూర్తి ఈ కేసులను వాదించారు.

వెండి వస్తువుల చోరీ

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మెయిన్ రోడ్డులోని భాగ్యలక్ష్మి ఫైనాన్స్ షాపు వద్ద శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు వెండి వస్తువులు, సెల్ ఫోన్ చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు షాపు గ్లాస్ డోరు పగులగొట్టి షాపులోకి వెళ్లి బీరువాలో ఉన్న సుమారు కేజీ వెండి వస్తువులు, సెల్ ఫోన్‌ను అపహరించుకు పోయారు. దుకాణ యజమాని ఈదల వీరభద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ కోన అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం క్లూస్ టీం సంఘటనా స్థలానికి వచ్చి ఆధారాలు సేకరించారు.

ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కొత్తపేట

మండల పరిధిలోని కండ్రిగ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో అమలాపురం వైపు నుంచి వస్తున్న కారు, కొత్తపేట నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిల్ మీద వెళ్తున్న యువకుడు పది మీటర్ల దూరంలో పడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు 108 సహాయంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనలో కారు, బైక్ ఎదురు భాగం దెబ్బతిన్నాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రైవర్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - కొత్తపేట

మద్యం సేవించి బస్సు నడుపుతున్న భాష్యం స్కూల్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి బస్సును సీజ్ చేశామని ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. మద్యం సేవించి బస్సును నడుపుతున్నా పాఠశాల యాజమాన్యం పట్టించుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఎంఇఒ దంపతులతో ఎంఎల్ఎ రాపాక, ఉపాధ్యాయులు

ఎంఇఒ విజయశ్రీకి సన్మానం

ప్రజాశక్తి - రాజోలు

జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు అందుకున్న రాజోలు ఎంఈఓ ముంగండ విజయశ్రీకి శుక్రవారం ఘన సన్మానం చేశారు. రాజోలు మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో హెచ్ఎం ఎం.సుహాసిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎంఇఒ విజయశ్రీ నాడు-నేడు పనులను విజయవంతంగా పూర్తి చేయించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్యార్థులకు సమర్ధవంతంగా అందేలా కృషి చేశారని అన్నారు. విద్యాభివృద్ధిలో రాజోలు మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపారని కొనియాడారు. అనంతరం ఎంఇఒ విజయశ్రీ దంపతులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా శ్రీనివాస్, తహశీల్దార్ బి.ముక్తేశ్వరరావు, పి.గన్నవరం ఎంఇఒ కోన హెలీనా, సర్పంచ్ రేవు జ్యోతి, వైస్ ఎంపిపి అనందరాజు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కె.రాజబాబు, ఎస్‌టియూ అధ్యక్షుడు రాపాక రామకృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23 మంది విఆర్‌ఒలకు ఉద్యోగోన్నతి

కాకినాడ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 23 మంది విఆర్‌ఒలకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లా ఈ మేరకు నియామక పత్రాలు అందించారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న విఆర్‌ఒలకు సీనియారిటిని అనుసరించి ఉద్యోగోన్నతి కల్పించామని ఆమె తెలిపారు. ఉద్యోగోన్నతి పొందిన ప్రతి ఒక్కరూ మరింత అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.శ్రీధర్, ఎఒ శ్రీనివాసు, రాష్ట్ర విఆర్‌ఒల సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్.చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్ బోట్ల తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

రూ.10 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం కోరంగి పంచాయతీ సుబ్బారాయుడు దిమ్మ సమీపంలో 216 జాతీయ రహదారి చెంతన ఫైబర్ బోట్ల తయారీ కేంద్రంలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఫైబర్ బోట్ల తయారీ కేంద్రం పైనుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్ల నుంచి షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో జీసస్ కింగ్ ఫైబర్ రిపేరింగ్ వర్క్ యజమాని గుత్తుల శ్రీనివాస్‌కు చెందిన 40 ఫైబర్ బోట్లు పూర్తిగా అగ్నికాహుతయ్యాయి. ఈ ప్రమాదంలో తయారీ బోట్లతో సహా తయారీకి ఉపయోగించే సామాగ్రి, తయారీ కేంద్రం పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ. 10 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. స్థానికులు కాకినాడ జగన్నాథపురం అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే తయారి కేంద్రం పూర్తిగా దగ్ధమైంది. అయితే దగ్గరలో ఉన్న ఒఎన్‌జిసి, రిలయన్స్ సంస్థలకు చెందిన అగ్నిమాపక సిబ్బంది స్పందించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



దగ్ధమవుతున్న బోటు తయారీ కేంద్రం

కోరంగి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.

న్యాయం చేయాలి

సెర్ప్ సిఇఒకు ఐకెపి జిల్లా మేనేజర్ ఫిర్యాదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జిల్లాల పునర్విభజన కారణంగా తనకు జీతం ఇవ్వకుండా, ఎక్కడ పనిచేయాలో చెప్పకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని జిల్లా సమాఖ్య మేనేజర్ వాడ్రేవు శేషగిరిరావు రాష్ట్ర సెర్ప్, పిఆర్ అండ్ ఆర్‌డి ముఖ్య ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా డిఆర్‌డిఎ, క్రాంతి పథంలో 12 ఏళ్లుగా జిల్లా మేనేజర్‌గా పనిచేస్తున్న తనపై జిల్లా అధికారులు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సిబ్బంది అందరికీ



బదిలీ ఉత్తర్వులు ఇచ్చి తనకు మాత్రం ఇవ్వలేదన్నారు. నాలుగు నెలలగా జీతాలు లేకుండా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం జిల్లా సమాఖ్యలో చేరమని చెప్పారన్నారు. అక్కడ విధుల్లో చేరేందుకు వెళ్తే, తన సేవలు అక్కర్లేదని కాకినాడ జిల్లా డిఆర్‌డిఎ పీడీకి లెటర్ పెట్టి వెనక్కి పంపించేశారని తెలిపారు. తిరిగి కాకినాడ జిల్లా మేనేజర్‌గా విధుల్లో చేరానని తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నుంచి ఇప్పటివరకు తనకు ఎలాంటి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. హాజరు బుక్కులు తనకు కనిపించనీయకుండా దాచిపెడుతున్నారని తెలిపారు. తాజాగా జిల్లా సమాఖ్య గదికి కొత్త తాళాలు వేసి ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో విజయవాడలో సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చానన్నారు. సెర్ప్ డైరెక్టర్‌కు మార్చి 15న వినతి పత్రం ఇచ్చానన్నారు. వారు కాకినాడ జిల్లా డిపిఎం ఐబి టి.బాబురావుతో ఫోనులో సంప్రదించారన్నారు. మరోమారు కమ్యూనిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి వేతన బకాయిలు చెల్లించి, విధుల్లోకి తీసుకోవాలని సూచించారన్నారు. కాని సమావేశం నిర్వహించకుండా తనను రాజమహేంద్రవరం పంపారన్నారు. 56 ఏళ్లవయస్సులో తనకు బయట ఏ ఉద్యోగం దొరకదని, తనకు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీ వంగా గీతా అన్నారు. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.22 లక్షలతో స్థానిక లలిత ఇండస్ట్రీస్ అధినేతలు మట్టే సత్య ప్రసాద్,శ్రీనివాస్ లు సమకూర్చిన వైద్య పరికరాలు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పారిశ్రామిక సంస్థలు కూడా సహకారం అందించాలన్నారు. జెసి ఇలక్కియా, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి మాట్లాడారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం, పారిశ్రామిక సంస్థలు కృషి చేయాలన్నారు. డిసిహెచ్ఎస్ సిబి విష్ణువర్ధని మాట్లాడుతూ దాతల సహకారంతో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆదేశ్‌బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యకుమారి, జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసిమంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్,కనకాల మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పిఠాపురం

సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో నిర్వహించే ఉచిత శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఎంఇఒ ఆర్‌వి.ప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 ఏళ్లుగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించుచున్న మిత్రమండలి సభ్యులను అభినందించారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిత్రమండలి అధ్యక్షులు తోట శ్రీనివాసు మాట్లాడుతూ మే 1 నుంచి 15 వరకూ పాత బస్టాండ్ వద్ద గల శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. సోషల్ వెల్ఫేర్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అప్పారావు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులలో స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, క్రియేటివ్ ఆర్ట్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తదితర అంశాలలో శిక్షణ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, చిన్నారి సతీష్, పోతుల శ్రీనివాసు,పి వేణు,కామరాజు, సరస్వతీ రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు నేరుగా సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్నామని ఎంఎల్ఏ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఏలేశ్వరంలో 'జగనన్నే మా భవిష్యత్తు' విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం దళారులను ఆశ్రయించాల్సి వచ్చేదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా నేరుగా సంక్షేమ ఫలాలు అందించి ప్రజలు మన్ననలు పొందిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు నీరుకొండ రామకుమారి, వైస్ ఎంపిపి చిక్కాల రాజ్యలక్ష్మి, వైసిపి నాయకులు అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్, నీరుకొండ సత్యనారాయణ, అడపా పార్థసారథి, బి.అప్పలరాజు, బుద్ధ ఈశ్వరరావు తదితరులున్నారు.

చెరువును ఆట స్థలంగా మార్చాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కూళ్ల గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చెరువును పూడ్చివేసి ఆట స్థలంగా మార్చాలని గ్రామస్తులు కోరారు. దళితవాడకు ఆనుకుని ఉన్న చెరువు ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉందన్నారు. ఆ చెరువును పూడ్చివేసి ఆటస్థలంగా మార్చాలని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్‌కు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

మత్స్యకార సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మత్స్యకార సమస్యలపై పోరాడతామనిపిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ అన్నారు. మే 8న నిర్వహించే మత్స్యకార గర్జన సభ కోసం ఉప్పాడలో స్థలాన్ని మాజీ ఎంఎల్ఎలు పిల్లి అనంతలక్ష్మి, వనమాడి కొండబాబు, నాయకుడు యనమల కృష్ణుడుతో కలిసి ఆయప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్స్యకార గర్జన సభకు ముఖ్యఅతిథిలుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర హాజరవుతారని తెలిపారు. సుమారు 20వేల మంది మత్స్యకారులు హాజరవుతారని తెలిపారు. వారి వెంట నాయకులు అనిశెట్టి సత్యానందరెడ్డి, సూరాడ రాజు, సనపయ్య ఉన్నారు.

జగన్ పాలనతో ప్రజాసేవకు నూతన భాష్యం

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రజా సేవలకు జగన్ తన పాలనతో నూతన భాష్యం చెప్పారని వైసిపి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. జగ్గంపేటలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. వారి సమస్యలున అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చెరుకూరి జయరాజ్, గొల్లపల్లి శ్రీను,ఆకుల శ్రీధర్, వైసిపి నాయకులు కె.ప్రసాద్, పి.వీరబాబు, ఎన్.అప్పారావు, కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐ పోలవరం జడ్‌పిటిసికి సన్మానం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు శుక్రవారం జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సురేష్‌బాబు మాట్లాడుతూ హైస్కూల్ క్రీడా ప్రాంగణం క్రీడలకు అణువుగా లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారన్నారు. జడ్‌పిటిసి దృష్టికి తీసుకొని వెళ్లగా రూ.4 లక్షల విరాళాన్ని అందించారు. ఆ నిధులతో క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. జడ్‌పిటిసి సభ్యులు సతీష్ రాజు మాట్లాడుతూ నిధులు రావడం ఆలస్యం అవ్వడంతో తన సొంత డబ్బులను ఇచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి, మిరియం జ్యోతి, సర్పంచ్, మండల సమాఖ్య అధ్యక్షులు దంతులూరి రాఘవ రాజు, సొసైటీ అధ్యక్షులు భూపతిరాజు, సుభద్రరాజు, విత్తనాల శ్రీనివాసరావు, ముసునూరి శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి- మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనిలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, తాపేశ్వరం శ్రీ చైతన్యలో గ్రాడ్యుయేషన్ డే, ఫ్యామిలీ గ్లోరీ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి నాయుడు రామచంద్రరావు, మండల అభివద్ధి అధికారి ఐదం రాజు మాట్లాడుతూ విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రైమరీ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్, లక్ష్మినారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాము, డీన్ అరుణ్, సత్యవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవిత కేంద్రానికి సామగ్రి అందజేత

ప్రజాశక్తి-కొత్తపేట

గౌతమినగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రానికి బోధనోపకరణాలను, ఆట వస్తువులను గోలకోటివారిపాలేనికి చెందిన గొలకోటి జగన్మోహనరావు, సత్యవతి దంపతుల కుమారుడు గొలకోటి వెంకట సత్యనారాయణ అందించారు. రూ.15వేల విలువ చేసే ఈ వస్తువులను ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎం.హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. భవిత సెంటర్ అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలన్నారు. అనంతరం దాత మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులను భవిత కేంద్రానికి తీసుకురావాలని తల్లిదండ్రులను కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


ప్రజాశక్తి -కరప

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు గురజనాపల్లి పబ్బినీడి పాపారావు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం వివి.రమణమూర్తి తెలిపారు. శుక్రవారంతో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలు పూర్తి అయ్యాయన్నారు. పదోతరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరావు, తాను తయారు చేసిన మెటీరియల్‌ను అందించామన్నారు. వేసవి సెలవుల్లో ఈ స్టడీ మెటీరియల్ చదువుకోవాని సూచించారు. ప్రతి ఏడూ స్టడీ మెటీరియల్ అందచేస్తున్న ఐ.ప్రసాదరావు మాష్టారును విద్యాభిమాని బొడ్డు అప్పారావు, సహ ఉపాధ్యాయులు అభినందించారు. పిఎంసి ఛైర్మన్ పి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలు, పథకాల పురోగతి, వైద్యాధికారుల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పారా మెడికల్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు ఖాళీల సంఖ్య, ఆరోగ్యశ్రీ సేవలు, కోవిడ్ కేసులు, శాంపుల్స్ సేకరణ, కోవిడ్ పరీక్షలు, ఎన్సీడీ సర్వే, కంటి వెలుగు పథకానికి సంబంధించి జరుగుతున్న శస్త్ర చికిత్సలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజల



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

ఆరోగ్యానికి భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రారంభించిన వివిధ కార్యక్రమాలు, పథకాలు విజయవంతం అయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామన్నారు. మిగిలిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జిల్లాలో కోవిడ్ కేసులు నమోదు అవుతున్నందున వైద్యాధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. పిహెచ్‌సిలో రోజు వారీ కోవిడ్ పరీక్షల సంఖ్య పెంచాలన్నారు. ఎన్‌సిడి, ఫీవర్ సర్వే కార్యకలాపాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా నిర్వహించేలా చూడానల్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆర్.రమేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డి.హేమలతదేవి, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ కర్త పి.రాధాకష్ణా, డిఇఒ ఐ.ప్రభాకర్, వివిధ విభాగాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

వాతావరణం అనుకూలంగా ఉన్నందున నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లతో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సిఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికాశుక్లా, జెసి ఇలాక్కియ, ఎస్పి ఎస్.సతీష్‌కుమార్, డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, జడ్‌పి సిఇఒ ఎన్‌వివి.సత్యనారాయణ తదితరులు వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. మే 9న 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ప్రారంభం, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం అమలు, జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో పురోగతి, మన బడి నాడు నేడు పనులు కార్యక్రమాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం అమలు, నాడు-నేడు పనులు, సమగ్ర భూ సర్వే పనులు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం పురోగతికి సంబంధించి కలెక్టర్ జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై దష్టిసారించి, లక్ష్యాల మేరకు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, పిఆర్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, ఉద్యాన అధికారి బివి.రమణ, సిపిఒ పి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా సేవలందించిన గోగు వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ సభను శుక్రవారం నిర్వహించారు. ఆయన్ని పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.రవిశంకర్, కాశీ సత్యనారాయణ, సాధనాల బాబు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రలో సదుపాయాలు కల్పించాలి

కనకాలపేట అంగన్‌వాడీ సెంటర్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మహిళా సంఘం అధ్యక్షురాలు మాగాపు సుబ్బలక్ష్మి డిమాండ్ చేశారు. పిల్లలు తరగతి గదిలోనే స్టోర్ రూమ్, కిచెన్, తదితర పరికరాలు ఉండటంవల్ల పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వేర్వేరు రూములు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పిల్లలకు వడ్డిస్తున్న ఆహారాన్ని ఆమె రుచి చూసి పరిశీలించారు.

మహిళా ఉద్యోగులకు 2గంటల పని తగ్గింపు

ప్రభుత్వశాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల సంక్షేమార్థం పుదుచ్చేరి ప్రభుత్వం విధులు హాజరులో ప్రత్యేక మినహాయింపు ఇస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నెలలో మూడు శుక్రవారాల్లో ఇంటివద్ద పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉదయం 8.45 నుంచి 10.45 వరకు రెండు గంటలపాటు ప్రత్యేక పర్మిషన్ ఇచ్చారు. డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ ఫైలును ఎల్జీ తమిళసై సౌందరాజన్ ఆమోదం తెలిపారు. పబ్లిక్ సర్వీసెస్, ఆసుపత్రులు, పోలీస్ స్టేషన్స్, విద్యాసంస్థలకు, అత్యవసర పనుల్లో ఉన్నవారికి ఈ ప్రత్యేక పర్మిషన్ వర్తించదని స్పష్టం చేశారు.

ఏడుగురికి కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఏడుగురికి కారుణ్య నియామకాల్లో భాగంగా ఉద్యోగాలు కల్పించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా నియామకపత్రాలు అందించారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇచ్చామని తెలిపారు. కొత్తగా ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ జిఎస్ఎస్.శ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మేడేలో అన్ని విభాగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం కొండపల్లిలో అర్జున్ అధ్యక్షతన సిఐటియు ఆధ్వర్యంలోని భవన నిర్మాణ, అంగన్‌వాడీ, ఆశా, మిడ్డేమీల్స్ వర్కర్స్ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో కార్మిక హక్కులు నిర్వీర్యమవుతున్నాయన్నారు. వీటి పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. మే 1న జరిగేలో ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంగాధర్, తులసి, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సికి కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట ప్రభుత్వాసుపత్రికి స్నేహ ఎంటర్ ప్రైజెస్ అధినేత పాలకుర్తి సురేష్ 50 కుర్చీలను అందించారని మెడికల్ ఆఫీసర్ శర్మ తెలిపారు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది శ్రీను, 108 సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. సిహెచ్‌సి వైద్యాధికారి రమేష్ వైసిపి నాయకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో వీటిని ఆసుపత్రికి అందించారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ

ప్రజాశక్తి -కరప

సోషల్ ఆడిట్‌పై హెచ్ఎంలకు శిక్షణ నిర్వహించామని ఎంఇఒ కెబి.కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం చంద్రన్న సమావేశ మందిరంలో నిర్వహించారు. సోషల్ ఆడిట్ జిల్లా పర్యవేక్షకులు సిఎంఒ చామంతి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించారు. మండలంలోని 65 పాఠశాలల హెచ్ఎంలు హాజరయ్యారు.రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ మూర్తి సోషల్ ఆడిట్‌పై శిక్షణ ఇచ్చారు.

పెద్దాపురం డిఎస్‌పిగా లతాకుమారి

ప్రజాశక్తి - పెద్దాపురం



పెద్దాపురం డిఎస్‌పిగా కె.లతాకుమారి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేప ట్టారు. ఇప్పటివరకు ఆమె పోలవరం డిఎస్‌పిగా పని చేశారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి డిఎస్‌పిగా మురళీమోహన్ బాధ్యతలు నిర్వహించారు. సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు నూతన డిఎస్‌పిపి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు.

విద్యుత్ నగర్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి అమలాపురం

డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఐ.వి ఆధ్వర్యంలో విద్యుత్ నగర్ సమస్యలపై మున్సిపాల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐ.వి మాట్లాడుతూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ సొసైటీ సభ్యులు డాక్టర్ మంగిన వెంకటేశ్వరరావు, అడ్వకేట్ చింతపల్లి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

29న కళాసమితి వార్షికోత్సవం

పజాశక్తి - రాజోలు

ఎస్‌అర్‌ఎల్‌జి 60వ వార్షికోత్సవం పొదలాడ ఇందిరాకాలనీలో కళాసమితి భవనం వద్ద ఈ నెల 29,30 తేదీల్లో జరగనున్నట్లు కళాసమితి అధ్యక్షులు పిల్లెల్ల వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాపాక వర ప్రసాద్‌రావు, ఎంపిపి కేతా శ్రీనివాస్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, టివి, రేడియో ఆర్టిస్టులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ వార్షికోత్సవాల్లో భాగంగా సంస్కృతిక సంబరాల సమ్మేళనం, పౌరాణిక, సాంఘిక పంచరత్నాలు, పద్య నాటక ప్రదర్శనములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాసమితి సభ్యులు భాస్కర్ల రాజేశ్వరి, తోలేటి నరసింహం, మద్దుల మణి, భాస్కర్ల విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

డ్రైడేపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని సిరిపల్లి పంచాయతి పరిధిలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ, వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం. ఎం.సుచరిత, ఎంఎల్‌హెచ్‌పి. ప్రసన్న గ్రామంలో పర్యటించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల వర్షాలు పడుతున్నందున మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలకు కారణమైన దోమలు బాగా పెరిగే అవకాశం ఉందని, అవి వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పి.రమాదేవి, సిహెచ్.విమలకుమారి, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.